# మీకు తెలుసా?

## భారత రాష్ట్రపతి పరంపర

- శ్రీనివాసరావు అయినాపురపు.

భారత రాజ్యాంగం రాష్ట్రపతికొక ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. ఆయన దేశానికి ప్రథమ పౌరుడు. పార్లమెంటులోని ఎగువసభ, దిగువ సభ సభ్యులు, విధాన సభ సభ్యులు కలిసి రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. శాసన నిర్మానంలోను, న్యాయ పరిష్కారములోను (శిక్షలు తగ్గించటంలోగాని, పూర్తిగా మాఫీ చేయటంలోగాని) ఆయనకు విశేషమైన అధికారాలు ఉన్నాయి. త్రివిధ దళాలకు (పదాతి దళం (ఆర్మీ), నౌకాదళం (నేవల్), వాయుదళం (ఎయిర్ ఫోర్స్)) అధిపతిగా (సుప్రీం కమాండర్గా) వ్యవహరిస్తారు. దేశ పరిపాలన అంతా ఆయన పేరు మీదనే నిర్వహింపబడుతుంది. ఈ పదవికి వయోపరిమితి కనీసము 35 సంవత్సరములు. రాష్ట్రములలో గవర్నర్ల నియామకం చెయ్యడం రాష్ట్రపతి అధికారములలో ఒకటి. మరి భారతదేశము రాజ్యాంగమును ప్రవేశపెట్టిన నాటినుండి ఈనాటి వరకు ఎంతమంది రాష్ట్రపతి పదవిని అలంకరించారు? ఎంతకాలము తమ పదవిని కొనసాగించారు? మీకు తెలుసా?



మొదటి రాష్ట్రపతి : డా. రాజేంద్రప్రసాద్.
పదవీకాలము : జనవరి 26, 1950 నుండి మే 13, 1962 వరకు.
జననము : డిశంబరు 3, 1884. మరణము : ఫిబ్రవరి 28, 1963.

రెండవ రాష్ట్రపతి : డా. సర్వేపల్లి రాధాకృష్ణన్.
పదవీకాలము : జనవరి 26, 1950 నుండి మే 13, 1962 వరకు.
జననము : సెప్టెంబరు 5, 1888. మరణము : ఏప్రియల్ 17, 1975





మూడవ రాష్ట్రపతి : డా. జాకిర్ హుస్సేన్.
పదవీకాలము : మే 13, 1967 నుండి మే 3, 1969 వరకు.
జననము : ఫిబ్రవరి 8, 1897. మరణము : మే 3, 1969.

నాలుగవ రాష్ట్రపతి : వరహాగిరి వేంకటగిరి.
పదవీకాలము : మే 3, 1969 నుండి జులై 20, 1969 వరకు (తాత్కాలిక రాష్ట్రపతి).
ఆగష్టు 24, 1969 నుండి ఆగష్టు 24, 1974 వరకు.
జననము : ఆగష్టు 10, 1894. మరణము : జూన్ 23, 1980.





తాత్కాలిక రాష్ట్రపతి : జస్టిస్. మహమ్మద్ హిదయతుల్లా.
పదవీకాలము : జులై 20, 1969 నుండి ఆగష్టు 24, 1969 వరకు.
జననము: 1905. మరణము : 1992

ఐదవ రాష్ట్రపతి : ఫక్రుద్దీన్ అలీ అహ్మద్.
పదవీకాలము : ఆగష్టు 24, 1974 నుండి ఫిబ్రవరి 11, 1977 వరకు.
జననము : మే 13, 1905. మరణము : ఫిబ్రవరి 11, 1977.





తాత్కాలిక రాష్ట్రపతి : బసప్ప దనప్ప జట్టి.
పదవీకాలము : ఫిబ్రవరి 12, 1977 నుండి జులై 25, 1977 వరకు.
జననము: సెప్టెంబరు 10, 1912. మరణము : జూన్ 7, 2002.

ఆరవ రాష్ట్రపతి : నీలం సంజీవరెడ్డి.
పదవీకాలము : జులై 25, 1977 నుండి జులై 25, 1982 వరకు.
జననము : మే 18, 1913. మరణము : జూన్ 1, 1996.





ఏడవ రాష్ట్రపతి : జియానీ జైల్ సింగ్.
పదవీకాలము : జులై 25, 1982 నుండి జులై 25, 1987 వరకు.
జననము : మే 5, 1916. మరణము : డిశంబరు 25, 1994.

ఎనిమిదవ రాష్ట్రపతి : రామస్వామి వెంకటరామన్.
పదవీకాలము : జులై 25, 1987 నుండి జులై 25, 1992 వరకు.
జననము : డిశంబరు 4, 1910.





తొమ్మిదవ రాష్ట్రపతి : డా. శంకర్ దయాల్ శర్మ.
పదవీకాలము : జులై 25, 1992 నుండి జులై 25, 1997 వరకు.
జననము : ఆగష్టు 19, 1918. మరణము : డిశంబరు 26, 1999.

పదవ రాష్ట్రపతి : కె.ఆర్. నారాయణన్.
పదవీకాలము : జులై 25, 1997 నుండి జులై 25, 2002 వరకు.
జననము : ఫిబ్రవరి 4, 1921. మరణము : నవంబరు 9, 2005.





పదకొండవ రాష్ట్రపతి : ఎ.పి.జె. అబ్దుల్ కలాం.
పదవీకాలము : జులై 25, 2002 నుండి కొనసాగుతున్నారు.
జననము : అక్టోబరు 15, 1931.

*** *** ***